# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలసిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**దమ్మపేట ఫిబ్రవరి 28 నవభూమి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి స్వగృహం హైదరాబాద్ లో అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలసి అశ్వారావుపేట నియోజకవర్గ ప్రధాన సమస్యలను వివరించి అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాల్సిందిగా వినతి పత్రం అందించారు. అనంతరం ముఖ్యమంత్రితో కలిసి వారి నివాసంలో స్వాతంత్ర సమరయోధులు భారత రాజ్యాంగ నిర్మాణశిల్పి భారతదేశ మొదటి రాష్ట్రపతి భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడి చిత్రపటానికి పూలను అభిషేకించి ఘన నివాళి అర్పించారు.






# నవభూమి

## జిల్లా అనుబంధం

01 మార్చి ,2025 శనివారం పేజీలు:9

www.epaper.navabhoomi.in


# ఏసీబీ వలలో హైస్కూల్ హెడ్ మాస్టర్

- రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ డిఎస్పి రమేష్








**కొత్తగూడెం ఫిబ్రవరి 28 నవభూమి ప్రతినిధి:** సమాజాన్ని సక్రమ మార్గాన్ని నడిపించాల్సిన ఉపాధ్యాయులే కొందరు వక్రమార్గాన్ని పట్టి అవినీతిపరులుగా మారుతున్నారు. పిల్లలకి ఎలాంటి విలువలు నేర్పిస్తారు అనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. జిల్లాలో ఏసీబీ యాక్టీవ్ గా పనిచేస్తుంది. ఈ నెలలోనే జిల్లాలో ఇది మూడో ఏసీబీ రైడ్ కావడం విశేషం. కూలీ లైన్ హైస్కూల్ హెడ్ మాస్టర్ రవీందర్ రూ. 20 వేలు లంచం తీసుకుంటుఉండగా ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్ కోసం కరాటే నేర్పిస్తుంది. ఇందులో భాగంగా కరాటే ఇన్స్టెక్టర్ 3 నెలల్లో 72 క్లాసులు చెప్పవలసి ఉంటుంది. దానికి రూ. 30 వేలు చెల్లిస్తారు. అవి హెడ్మాస్టర్ అకౌంట్లోకి వెళ్తాయి. రూ. 30 వేలు ఇన్ స్ట్రక్టర్ కి ఇచ్చేందుకు రూ. 20 వేలు డిమాండ్ చేసి శుక్రవారం తీసుకుంటు ఏసీబీకి పట్టుపడ్డారు. లంచం ఇస్తే మిగతా క్లాసులు చెప్పవలసిన అవసరం కూడా లేదంటూ ఇన్ స్ట్రక్టర్ కి హెడ్మాస్టర్ చెప్పినట్టు తెలుస్తుంది. పాఠశాలలో శుక్రవారం సైన్స్ ఫేర్ జరుగుతుండగా ఏసీబీ దాడి జరిగింది. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ వై రమేష్ మాట్లాడుతూ మధ్యవర్తుల ద్వారా లంచం తీసుకుంటూ హెడ్మాస్టర్ పట్టుబడినట్టు తెలిపారు. జిల్లాలో ఏసీబీ యాక్టివ్ గా పని చేస్తుందని, టోల్ ఫ్రీ నెంబర్ 1064 ఎప్పుడు అందుబాటులో ఉంటుందని, పని సక్రమమైతే తామే చేయిస్తామని, వివరాలు గోప్యంగా ఉంచుతామని, ఏసీబీ ని ఆశ్రయిస్తే పని జరగదని అనుకోవద్దని ఆయన సూచించారు.

# సింగరేణి సిఎండి బలరాం సాహసం

- సొరంగ మార్గంలో రెస్క్యూ చర్యలను పర్యవేక్షణ
- టన్నెల్ బోరింగ్ మిషన్ వరకు ట్రాక్ పునరుద్ధరణ పనుల్లో సిఎండి
- సింగరేణి రెస్క్యూ బృందాల అవిశ్రాంత కృషి
- సింగరేణి బృందాలకు తోడుగా సిఎండి బలరాం సాహసోపేతంగా పనుల పర్యవేక్షణ





**కొత్తగూడెం ఫిబ్రవరి 28 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్.ఎల్.బి.సి. వద్ద కీలక రెస్క్యూ ఆపరేషన్లో సింగరేణి బృందాలు ఉత్సాహంగా పాల్గొంటున్నాయి. శుక్రవారం సాహసోపేతంగా సొరంగ మార్గంలో జరుగుతున్న రెస్క్యూ చర్యలను సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ స్వయంగా పరిశీలించారు. సంస్థ ఛైర్మన్ తమతో పాటు ఈ రెస్క్యూ ఆపరేషన్లో పాల్గొనడంతో సిబ్బంది మరింత ఉత్సాహంతో పని చేస్తున్నారు. ఎన్. డి ఆర్.ఎఫ్ కల్నల్ తో కలిసి సింగరేణి ఛైర్మన్ 14 కిలోమీటర్ల సొరంగ మార్గంలో ప్రమాద స్థలి చేరువ వరకు పరిస్థితిని సహాయక చర్యలను పరిశీలించారు. సింగరేణి రెస్క్యూ బృందాల ఆధ్వర్యంలో జరుగుతున్న గ్యాస్ కటింగ్ పనులను ఆయన దగ్గరగా ఉండి పర్యవేక్షించారు. ట్రాకు పునరుద్ధరణ జరగాలంటే దానిపై కూలిన టన్నెల్ బోరింగ్ మిషన్ (టీ.బి.ఎం) భాగాలను తొలగించాల్సి ఉంటుంది. ఈ పనిలో సింగరేణి రెస్క్యూ సిబ్బంది తమ వద్ద గల అత్యాధునిక గ్యాస్ కటింగ్ యంత్రాల ద్వారా ఇనుప పైపులను, గడ్డర్లను కత్తిరిస్తూ వేరు పరుస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రదేశానికి చేరుకోవడం కోసం ఈ ట్రాక్ పునరుద్ధరణ అత్యవసరం కనుక దీనిపై సింగరేణి రెస్క్యూ బృందాలు నిరంతరాయంగా పనిచేస్తున్నాయి. అదే సమయంలో ట్రాక్ మీద పేరుకుని ఉన్న బురద మట్టిని కూడా రెస్క్యూ బృందాలు తొలగిస్తున్నాయి. మొత్తం 250 మంది సింగరేణి రెస్క్యూ సభ్యులు 24 గంటలు ఈ పనిలో పాల్గొనేందుకు వీరిని నాలుగు షిఫ్టులకు తగిన విధంగా విభజించడం జరిగింది. రక్షణ సూత్రాలు పాటిస్తూ ఇచ్చిన పనిని సమర్థంగా పూర్తి చేయాలని సంస్థ చైర్మన్ రెస్క్యూ సిబ్బందికి సూచించారు. ఇదిలా ఉండగా ఎన్జీఆర్ఐ బృందాలు వారు ప్రమాద స్థలానికి చేరుకోవడానికి భూమి తొలిచే యంత్రాల ((గ్రౌండ్ పెనట్రేటింగ్ ఇన్స్ట్రుమెంట్స్)ద్వారా ఐదు అనుకూలమైన ప్రాంతాలను ఎంపిక చేశారు. ఈ ప్రదేశాలలో తవ్వకాన్ని సమర్థంగా నిర్వహించడం కోసం ఎన్డిఆర్ఎఫ్ మరియు సింగరేణి బృందాలకు పనులు పురమాయించారు. దీనిలో సింగరేణి రెస్క్యూ బృందాలు అలుపెరగకుండా సమర్థంగా ముందుకు సాగుతున్నాయి. శుక్రవారం నాడు ప్రారంభమైన ఈ రెస్క్యూ ఆపరేషన్ ప్రత్యక్ష పరిశీలన, పర్యవేక్షణలో సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ తోపాటు జనరల్ మేనేజర్ రెస్క్యూ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. అలుపెరగకుండా, అంకితభావంతో రెస్క్యూ సేవలందిస్తున్న సిబ్బందిని ఛైర్మన్ అభినందించారు. ఇచ్చిన లక్ష్యాలు సాధించాలని ఆయన సూచించారు

# రంజాన్ కోసం ముస్తాబైన మసీదులు

**కొత్తగూడెం ఫిబ్రవరి 28 నవభూమి ప్రతినిధి:** రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కొత్తగూడెంలోని మసీదులు ముస్తాబయ్యాయి. ఓల్డ్ ఓల్డ్ బస్ డిపో మసీద్ (బైతుల్లా మసీద్ ) రంగుల రంగుల లైట్లతో ముస్తాబయింది. రంజాన్ మాసం కోసం కొత్తగూడెం, పాల్వంచ తదితర ప్రాంతాల్లో మసీదులని రంగులు వేసి, రిపేర్ లు చేయించి అంత సిద్ధం చేశారు.






8


## మణుగూరులో ఒకని దారుణ హత్య

## ఇంటర్ పరీక్షల పకడ్బందీగా నిర్వహించాలి




7


## అక్రమ ఇసుక రవాణాకు నిండు ప్రాణం బలి




4


# తెలంగాణకు ప్రత్యేక నిధులు ఇవ్వాలి

- పూర్వ కలెక్టర్ డాక్టర్ ఎంవి రెడ్డి

**కొత్తగూడెం ఫిబ్రవరి 28 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ, హైదరాబాద్ దేశానికి అనేక రంగాల్లో కీలకమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్వ కలెక్టర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ ఎంవీ రెడ్డి ట్విట్టర్ లో పేర్కొన్నారు. గుజరాత్, బీహార్, ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చినట్లు ప్రత్యేక నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ట్వీట్ ను ప్రధాని మోడీ, హోమ్ మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు టాగ్ చేశారు.

## పోలీస్ అధికారులకు సన్మానం



**ఖమ్మం, క్రైం, నవభూమి, ఫిబ్రవరి 28:** ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడుతూ ..సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను అభినందించారు. ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన వారిలో ఎల్. శ్రీనివాసరావు,ఎస్ఐ, పీసీఆర్, ఖమ్మం, ఏఆర్ ఎస్సైలు కె.మైసయ్య, ఎస్.వీరస్వామి, ఎండి. అజ్మతుల్లా, ఏఎస్ఐ తిరుమాలయపాలెం పీస్, ఉన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపీ (ఏఆర్ ) కుమారస్వామి, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, సుశీల్ సింగ్, ఆర్ ఐ అప్పలనాయుడు, పోలీస్ అసోసియేషన్ రాష్ట్రఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, మోహన్ రావు, పంతులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బాలామణి





**తల్లాడ, నవభూమి, మార్చి01:** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో అంకమ్మ మహాలక్ష్మి కళ్యాణ మండపం నందు చిట్టెం రామారావు, ప్రమీల దంపతుల కుమార్తెను పుష్పాలంకరణ సందర్భంగా చిన్నారి బాలామణిని అక్షింతలు వేసి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉన్నతమైన స్థితిలో ఉండాలని రాష్ట్ర నాయకులు ఎస్కే హుస్సేన్ దీవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ మారుగాని వెంకట్. పాల్గొన్నారు వివిధ మండలాల నుంచి మండల అధ్యక్షులు ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## అందని ద్రాక్షగా రైతు భరోసా

### రైతు భరోసా ఎప్పుడు ఎప్పుడు అని ఎదురు చూస్తున్న మండల రైతులు

**అన్నపురెడ్డిపల్లి ఫిబ్రవరి 28 నవభూమి:** మండలంలో రైతులకి అందని ద్రాక్షగా రైతు భరోసా. ప్రభుత్వం గత నెల 26వ తేదీన ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, పథకాలు ప్రారంభించింది. అయితే మండలంలో ఒక్క గ్రామానికి మాత్రమే రైతు భరోసా ఇచ్చారు కానీ మిగతా రైతులకి ఇంతవరకు కేవలం అరకొరగా కొంత మంది రైతులకి మాత్రమే రైతు భరోసా ఇచ్చారు. మరి కొంతమంది రైతులకి మెషేస్స్ వచ్చాయి. కానీ అమౌంట్ మాత్రం ఖాతాదరుడికి నగదు బదలీ కావడం లేదని మండల పరిధిలోని రైతులు వాపోతున్నారు.

## జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం






**కొత్తగూడెం ఫిబ్రవరి 28 నవభూమి జిల్లా బ్యూరో:**–జనవిజ్ఞాన వేదిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ, తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సు సంయుక్తంగా జాతీయ సైన్స్ దినోత్సవం శుక్రవారం కొత్తగూడెం మానస వికాస్ స్కూల్ నందు నిర్వహించినారు. తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ కోఆర్డినేటర్ డాక్టర్ కె రాజ్యలక్ష్మి, మహబూబాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ దయానంద్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యురాలు ఏ కస్తూరి, జిల్లా గౌరవాధ్యక్షులు ఎం సుబ్బారావు, జిల్లా అధ్యక్షులు కే వీరభద్రం, ప్రధాన కార్యదర్శి ఎం మోహన్ రావు, ప్రత్యేక ఆహ్వానితులు కొల్లు నాగేశ్వరరావు, కార్యకర్త శ్రీమతి రామలక్ష్మి, మానస స్కూల్ కరస్పాండెంట్ శ్రీమతి జి కవిత, ప్రిన్సిపాల్ శ్రీమతి శ్రీవాణి, స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. వందేమాతర గీతంతో కార్యక్రమం ప్రారంభమైంది. సర్ సివి రామన్ చిత్రపటాన్ని పూలదండతో సత్కారించడం జరిగింది. కార్యక్రమమును మానస వికాస్ స్కూల్ కరస్పాండెంట్ కవిత ప్రారంభించినారు. డాక్టర్ రాజ్యలక్ష్మి పిల్లలలో ఉన్న ప్రతిభను వెలికి తీయటానికి జాతీయ సైన్స్ రోజున విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ, సైన్స్ ప్రయోగాల నమూలను తయారుచేసి విశదీకరించిన 9 మందికి బహుమతి ప్రధానం చేశారు. ఎం సుబ్బారావు పిల్లల్లో మూఢనమ్మకాలకు తొలగించి శాస్త్రీయంగా ఆలోచింప చేయుట కోసమే జనవిజ్ఞాన వేదిక నిరంతరం శ్రమిస్తుందని, అందులో భాగంగా సి.వి. రామన్ ని స్మరించుకుంటున్నాము. కస్తూరి మాట్లాడుతూ సైన్స్ లేనిదే జీవితం లేదు, సైన్స్ వలననే ప్రగతి సాధించడం సాధ్యమవుతుందని, మూఢనమ్మకాల వలన అభివృద్ధి ఆగిపోతుందని, మాట్లాడుతూ ప్రశ్నించి, పరిశీలించి మాత్రమే దేన్నైనా నమ్మాలి ఎవరో చెప్పారని గుడ్డిగా అనుకూరించకూడదన్నారు. మీరంతా భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆశించుచున్నాను. ఈ సందర్భంగా కలుస్పాండెంట్ కవిత కి సన్మానం జరిగింది జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది

## నవ ఒకేషనల్ శిక్షణ కేంద్రంలో యోగ్యత పత్రాల ప్రధానం






**కొత్తగూడెం ఫిబ్రవరి 28 నవభూమి ప్రతినిధి:**–నవ లిమిటెడ్ (పాల్వంచ) కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్ ) కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన నవ మహిళా సాధికార కేంద్రాన్ని కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. ముఖ్యంగా శిక్షణ తీసుకుంటున్న మహిళలతో శిక్షణ గురించి విషయాలు తెలుసుకున్నారు. అలాగే తాటాకులతో ఇంటికి అవసరమైన గృహ అలంకరణ వస్తువులకు మంచి డిమాండ్ ఉందని ఈ శిక్షణ ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. నవ ఒకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ నందు ఎలక్ట్రికల్ ఆర్, ఏసీ కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు యోగ్యత పత్రాల ప్రధాన బహుకరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వృత్తి విద్యా శిక్షణ కేంద్రం ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు గొప్ప వరమని ఈ అవకాశం ఉపయోగించుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు. నవ లిమిటెడ్ జనరల్ మేనేజర్ సి. ఎస్ ఆర్, ఎం. జి. ఎం ప్రసాద్ మాట్లాడుతూ నవ ఒకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో ఇప్పటివరకు 1711 మందికి పైగా వివిధ కోర్సులు శిక్షణ పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. వీరికి సింగరేణి, కేటీపీఎస్,, బీహెచ్ ఈఎల్ వంటి ప్రముఖ సంస్థల లోను అలాగే కిరిబ్బిబిల్డింగ్,ఎంటార్, హెరిటేజ్ మొదలైన ప్రైవేట్ సంస్థలలో కూడా ఉద్యోగ అవకాశాలు లభించాయి అని తెలిపారు. అనంతరం ఎలక్ట్రిషన్ లో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులు సందీప్, ముజమిల్ మాట్లాడుతూ మాకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడిందని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ సంజీవరావు, చీఫ్ లైజెన్ ఆఫసర్ కాదేరంద్ర బాబు, చీఫ్ ట్రైనర్ పి. సాంభశివరావు, సి.హెచ్ శ్రీనివాసరావు, యు. ఎస్. ఎన్ శర్మ, రామకృష్ణ, సాయి, శ్రావణ్. శ్యామ్, అలీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 28:** ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవాన్ని త్రివేణి పాఠశాలలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు అనేక రకాలైన ప్రాజెక్టు నమూనాలను తయారుచేసి ప్రదర్శనకు ఉంచారు. సహజ నీటి శుద్ధి పద్ధతులు, కృత్రిమ అవయవాల నిర్మాణం రోబోటిక్ ఇంజనీరింగ్ టెక్నిక్స్ ఆహార పదార్థాల కల్తీ నివారణ శరీర అవయవాల పనితీరును తెలిపే మోడల్స్ ఇంకా అనేక రకాలైన జీవనమునాలను విద్యార్థులు ప్రదర్శించారు. నిన్న నిర్వహించిన త్రివేణి ప్రైమరీ విద్యార్థుల సైన్స్ ఎగ్జిబిషన్ కి మీ ముఖ్య అతిథిగా జిల్లా సైన్స్ ఆఫీసర్ జగదీష్ కృష్ణవేణి కాలేజీ ఐఐటి కెమిస్ట్రీ ఉపాధ్యాయులు లక్ష్మణ్ పాల్గొని చిన్నారులు చేసిన సైన్స్ నమూనాలను ఆసక్తి గా తిలకించారు. ఈ రోజు త్రివేణి హైస్కూల్ విద్యార్థులు చేసిన నమూనాలను చూడటానికి నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ సర్ సివి రామన్ భౌతిక శాస్త్రానికి చేసిన సేవకు గాను వారు పొందిన నోబెల్ బహుమతి ద్వారా ప్రపంచానికి భారతీయ శాస్త్రవేత్తల యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పారని ఇప్పుడున్న ఆధునిక వైద్య శాస్త్రానికి సర్ సివి రామన్ కనిపెట్టిన రామన్ ఎఫెక్ట్ అనేటువంటిది ఎంతో ఉపయోగపడుతుందని రోగనిర్ధారణ పరీక్షలలో దీని పాత్ర గొప్పదని అన్నారు విజ్ఞాన శాస్త్రం మానవుని యొక్క జీవనమని మనిషి జీవితంలోని ప్రతి క్షణం ప్రతి విషయము, విజ్ఞాన శాస్త్రముతో ముడిపడి ఉన్నవని విద్యార్థులు ప్రతి విషయాన్ని ఎందుకు ఏమిటి ఎలా అనే పరిశోధనాత్మక ధోరణిలో నేర్చుకోవాలని అన్నారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్స్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 'మీ సేవ' కేంద్రాల్లో విజిలెన్స్ తనిఖీలు



**ఖమ్మం రూరల్, నవభూమి, ఫిబ్రవరి 28:** తెలంగాణ స్టేట్ టెక్నికల్ సర్వీసెస్ ( టీజీఎస్టీఎస్) ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా మీ సేవ కేంద్రాల్లో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. దీనిలో భాగంగా వరంగల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తమ పరిధిలోని ఖమ్మం జిల్లాలో శుక్రవారం సోదాలు నిర్వహించారు. ఖమ్మం రూరల్ మండలంలోని కరుణగిరి మీసేవ కేంద్రంలో తనిఖీలు చేశారు. తహశీల్దారు రాంప్రసాద్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ క్రాంతి సమక్షంలో మీసేవ కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. వివిధ ధ్రువీకరణ పత్రాలు, రిజిస్ట్రేషన్లకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలే అమలవుతున్నాయా? లేక అధికంగా వసూలు చేస్తున్నారా..? మీసేవ కేంద్రాల నుంచి ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం సకాలంలో జమ అవుతుందా..? లేదా..?, రికార్డుల నిర్వహణ తీరు ఎలా ఉంది? అనే అంశాలపై ఆరా తీశారు. ఏ మీసేవ కేంద్రంలోనైనా ప్రభుత్వం నిర్ధారించిన ధరల కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏ సర్వీసెస్ కు ఎంత ఫీజు వసూలు చేయాలో మీసేవ కేంద్రాల్లో డిస్ ప్లే చేయాలని విజిలెన్స్ అధికారులు సూచించారు. వీటిలో ఏ నిబంధనను ఉల్లంఘించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా టైలర్స్ డే





**భద్రాచలం ఫిబ్రవరి 28 నవభూమి ప్రతినిధి:** స్థానిక బస్టాండ్ వెనక గల టైలరింగ్ మెకానిక్ షాప్ యందు భద్రాచలం టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా టైలర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టైలర్ అసోసియేషన్ నాయకులు సాయి బాబు మాట్లాడుతూ పుట్టినరోజుకి పెళ్లి రోజుకి ఏ ఫంక్షన్ కైనా ఏ వ్యక్తికైనా అందంగా బట్టలు కుట్టి మనిషి తీర్చి దిద్ది. ఆత్మగౌరాన్ని కాపాడే వాడే టైలర్ అని అన్నారు. రెడీమేడ్ బట్టలు మార్కెట్లోకి రావడంతో బట్టలు కుట్టే వారి పరిస్థితి దయనీయంగా మారిందని. ప్రభుత్వం బట్టలు కొట్టే వారిని( టైలర్ ల్ల) ను ఆదుకోవాలని వారికి బీసీ కార్పొరేషన్ నుంచి లోన్లు ఇచ్చి వారిని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. మొదటిసారి మిషన్ ని కనిపెట్టిన వ్యక్తి వెలియాన్స్ హెూవె (ఇంగ్లాండ్ ) ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ నాయకులు ప్రతాపు, సాయిబాబు, సత్యనారాయణ, శ్రీనివాసు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు

# యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

- ఏజెన్సీ ప్రాంత ప్రజల అభివృద్దే జిల్లా పోలీసుల ప్రధాన ధ్యేయం
- ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం / దుమ్ముగూడెం ఫిబ్రవరి 28 నవభూమి ప్రతినిధి:** దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం నుండి ములకపాడు క్రీడా మైదానంలో మొదలయిన మండల స్థాయి వాలీబాల్ పోటీలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్ పరితోష్ పంకజ్,ఏఎస్పీ భద్రాచలం విక్రాంత్ సింగ్ పాల్గొన్నారు. నాలుగు రోజులు పాటు జరగనున్న ఈ మండల స్థాయి వాలీబాల్ పోటీలలో 54 టీమ్ లు పాల్గొననున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చదువుతోపాటు క్రీడల్లోను రాణిస్తూ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. దుమ్ముగూడెం మండలంలోని ఏజెన్సీ ప్రాంత యువత కోసమే సుమారుగా రెండు కోట్ల రూపాయల వ్యయంతో పోలీసుల ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.త్వరలోనే స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ప్రారంభించనున్నామని తెలియజేశారు. దుమ్ముగూడెం మండలం నుండి యువత క్రీడల్లో జాతీయస్థాయి వరకు చేరుకొని ఈ ప్రాంతానికి, జిల్లాకి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆశించారు. జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా తెలియజేశారు.ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీసు శాఖ తరపున వివిధ రకాల కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యువత దురలవాట్లకు దూరంగా ఉంటూ మంచిగా చదువుకొని తమ తల్లిదండ్రులకు ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఇటీవల అండర్-19 మహిళల క్రికెట్ వరల్డ్ కప్ లో అత్యద్భుత ప్రతిభ కనబరిచి ఇండియా కప్ ను సాధించడంలో కీలక పాత్ర పోషించిన గొంగిడి త్రిష కూడా మన జిల్లా ఏజెన్సీ ప్రాంత వాసి కావడం ఎంతో గర్వకారణం అని తెలిపారు. క్రీడాకారులందరూ అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ప్రజలందరూ సైబర్ నేరాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అనంతరం పోక్సో కేసులలోని నిందితులకు ప్రస్తుత చట్టాలప్రకారం ఏ విధమైన శిక్షలు అమలు అవుతున్నాయో వివరించారు.ఈ వాలీబాల్ మండల స్థాయి టోర్నమెంటును అద్భుతంగా ఏర్పాటు చేసిన దుమ్ముగూడెం పోలీసులను మరియు భద్రాచలం ఏఎస్పీ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో 141 బిఎన్ అసిస్టెంట్ కమాండెంట్ రేవతి అర్జునన్, దుమ్ముగూడెం సిఐ అశోక్, ఎస్సైలు వెంకటప్పయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.









# రెజొనెన్స్ శ్రీనగర్‌లో ఇంజీనియస్ 2025 వేడుకలు



**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 28:** స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఇంజీనియస్ 2025ను డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ సెరికల్చర్ ఎం.వి మధుసూదన్, స్కూల్ డైరక్టర్స్ కొండా శ్రీధర్ రావు, కొండా కృష్ణవేణి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశనుండే సైన్స్ పట్ల అవగాహన కలిగి భారతదేశ అభివృద్ధికి దిక్సూచి కావాలన్నారు. సర్ సి.వి.రామన్ భారతదేశ ఖ్యాతిని ఖండాంతరాలకు తీసుకవెళ్ళి 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ చేసి 1930లో భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి అందించారన్నారు. భారత శాస్త్రవేత్తల మేధస్సు అమోఘం అంటూ భారతదేశ ఆవిష్కరణలకు ప్రపంచంలో గొప్ప గౌరవం ఉందంటూ విద్యార్థులను ఫీల్డ్ ట్రిప్స్‌కు తీసుకవెళ్ళి ప్రత్యక్ష అనుభూతిని కల్పించుటకు హార్టికల్చర్&సెరికల్చర్ డిపార్ట్‌మెంట్ తరుపున సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. మైక్రో, రైన్ ఇరిగేషన్స్‌ను విద్యార్థులు ప్రదర్శించడం అద్భుతంగా ఉందని జాతీయ, రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లలో రెజొనెన్స్ స్కూల్ విద్యార్థుల ప్రదర్శన ఖమ్మం జిల్లాకు ఖ్యాతిని పెంచిందని అంటూ శ్రీనగర్ విద్యార్థులకు విజ్ఞానశాస్త్ర ఆవిష్కరణలకు గొప్ప వేదికను అందించింది. విద్యార్థులంతా శాస్త్రీయమైన విజ్ఞానాన్ని పొందుతూ బావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరుతూ ఇక్కడికి ఆహ్వానించి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసినందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేస్తూ నేషనల్ సైన్స్ డే శుభాకాంక్షలు తెలియజేసారు.స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ వైజ్ఞానిక రంగంలో ఆసియాలో మొదటి నోబెల్ అందుకున్న కాంతిపుంజం, ప్రతిష్టాత్మక భారతరత్న అందుకున్న విజ్ఞాన కెరటం, భారతదేశ విజ్ఞాన యోదుడు సర్ సి.వి.రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనిపెట్టిన సందర్భంగా 1987 నుంచి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ డే జరుపుకుంటున్నామంటూ, 2025 నేషనల్ సైన్స్ డే థీమ్‌గా ఈ సంవత్సరం "సైన్స్ ఆవిష్కరణలలో ప్రపంచ నాయకత్వం కోసం భారతీయ యువతకు సాధికారత కల్పించడం అనే థీమ్‌ను తీసుకుందని ప్రపంచలో అభివృద్ధి చెందుతున్న భారత్ పాత్రను ఇది సూచిస్తుంది అంటూ సైన్స్ అనేది ప్రతి వ్యక్తి జీవితంలో కీలకమైనదని విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు ఆలోచింపజేస్తూ ప్రయోగాత్మకంగా రూజువుచేయుటకు రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ ప్రోత్సాహన్ని అందిస్తుందని తెలియజేస్తూ విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందిస్తూ ముఖ్యఅతిథికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అందరికి నేషనల్ సైన్స్ డే శుభాకాంక్షలు తెలియజేసారు. స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడం కోసం వారిలో దాగి ఉన్న సృజనాత్మకత, నైపుణ్యాలను వెలికితీయడం కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తామంటూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందిస్తూ అందరికి నేషనల్ సైన్స్ డే శుభాకాంక్షలు తెలియజేసారు. స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ క్విజ్, సైన్స్ ఫెయిర్‌లో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను సర్టిఫికేట్స్‌లను అందించి వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ దినోత్సవం



**భద్రాచలం ఫిబ్రవరి 28 నవభూమి ప్రతినిధి:** నర్సాపురం లోని సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు జాతీయ వైజ్ఞానిక దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, మూఢ నమ్మకాలను నమ్మకూడదని, శాస్త్రీయ వైఖరులను పెంపొందించుకోవాలని విద్యార్థులను కోరడం జరిగింది. పాఠశాలలోని సైన్స్ ఉపాధ్యాయులు చుక్కా శ్రీనివాసరావు రామారావు, చిలకమర్రి శ్రీనివాస్, రత్నకుమారి, తిరుపతి రావు, విజయబాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ రకాలైన పోటీలు అయిన టాలెంట్ టెస్ట్, వ్యాసరచన పోటీలు, వక్తృత్వ మరియు డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## దైవదర్శనానికి వచ్చి అనంత లోకాలకు

### కన్నీరు మున్నీరు అవుతున్న తల్లిదండ్రులు



**భద్రాచలం ఫిబ్రవరి 28 నవభూమి ప్రతినిధి:** హైదరాబాదు వికారాబాద్ పట్టణాలకు చెందిన ఇద్దరు యువకులు వారి తల్లిదండ్రులతో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయానికి దైవదర్శనానికి భద్రాచలం వచ్చి గోదారి పుణ్య స్థానాలు చేయడానికి నదిలో దిగిన యువ యువకులకు లోతు తెలియకపోవడంతో గల్లంతయ్యారు. వెంటనే అక్కడ ఉన్న గజ ఈతగాళ్లు గాలించి ఒడ్డుకు చేర్చారు. అప్పటికే వారు మృతి చెందినట్లు తెలిపారు. పవన్ 20 సంవత్సరాలు. ప్రసాదు 18 సంవత్సరాలుగా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని అని తెలిపారు

## ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



**దమ్మపేట ఫిబ్రవరి 28 నవభూమి:** హైదరాబాద్ లో ఐటీ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధ్యక్షతన వారి కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ పై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సహచర ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలతో కలసి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ గురించి వారి అభిప్రాయాలను తెలిపిన అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ

## వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా

# విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం అలబడుతుంది

■ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్



**ఖమ్మం నవభూమి ఫిబ్రవరి 28:** వైజ్ఞానిక ప్రదర్శనలు చేపట్టడం ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీయడంతో పాటు శాస్త్రీయ దృక్పథం అల పడుతుందని మల్లంపాటి శ్రీధర్ అన్నారు స్థానిక మమత ఆసుపత్రి రోడ్డు నందు గల శ్రీ చైతన్య ఒలంపియాడ్ పాఠశాలలో విద్యార్థులు చేపట్టిన వైజ్ఞానిక ప్రదర్శన ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో శాస్త్ర ,సాంకేతిక రంగాలలో విద్యార్థులు రాణించాలన్నారు. ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ సి.వి. రామన్ భౌతిక శాస్త్రంలో తాను రూపొందించిన రామన్ ఎఫెక్ట్ గాను ఆసియా ఖండంలోనే తొలుతగా ఆయన నోబుల్ బహుమతిని అందుకున్నారు. ఇదే రోజున రామన్ ఎఫెక్ట్ ప్రకటన పురస్కరించుకొని దేశవ్యాప్తంగా నేడు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపు కుంటున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు తమ నైపుణ్యాన్ని బహిర్గతం చేసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఉపయోగపడతాయన్నారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన 221 వైజ్ఞానిక నమూనాలను ఆయన తిలకించారు. ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన క్షిపణిలు అగ్ని, ఆకాష్, నమూనాలు మోర్సుకోడ్, పెరిస్కోప్ మానవ అవయవ ప్రదర్శనతో పాటు వివిధ రకాల ఆకృతులను తయారు చేసిన విద్యార్థులను ఆయన అభినందించారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల ద్వారా విద్యార్థులను విద్య తో పాటు సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందే విధంగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను ఆయన ప్రశంసించారు. అనంతరం శ్రీ చైతన్య తెలంగాణ విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీమతి శ్రీవిద్య మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శన భావితరాలకు ఉపయోగపడేలా, నూతన విషయాల పట్ల అవగాహన కలిగి ఉండే విధంగా ఉందన్నారు. తగ్గిపోతున్న ఇంధన వనరులకు ప్రత్యామ్నాయంగా రూపొందించిన నమూనాలతో పాటు విద్యార్థులు తయారుచేసిన ప్రదర్శనలు వారు తిలకించారు. ఈ కార్యక్రమంలో ఏ.జీ.ఎం చేతన్ మాథూర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపల్స్ టి.ఎల్.ఎన్. శర్మ, ఏడుకొండలు వైస్ ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి ఐ.పీ.ఎల్ ఇంచార్జ్ రాజశేఖర్ రెడ్డి, డీన్స్ కెవిఆర్, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాకు నిండు ప్రాణం బలి



**చర్ల ఫిబ్రవరి 28 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లలో దారుణం అక్రమ రవాణా బీభత్సం. గిరిజనుని పైకి దూసుకెల్లిన ఇసుక ట్రాక్టర్, ఒకరు మృతి, మరొకరు ప్రాణాపాయ స్థితి. అక్రమ ఇసుక రవాణాపై స్థానికుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చర్ల మండలంలో అక్రమ ఇసుక రవాణా విషాదాన్ని మిగిల్చింది. అర్ధరాత్రి సమయంలో నిర్లక్ష్యంగా నడిపిన ట్రాక్టర్ నిద్రిస్తుండగా గిరిజనులను తొక్కేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాకు చెందిన కుంజంషన్ను అనే యువకుడు మృతి చెందగా, శ్యామలచెన్ను అనే వ్యక్తితీవ్రంగాయపడ్డాడు,ఘటనఎలాజరిగింది,గుంపెనగుడెం గ్రామ పరిసరాల్లో అక్రమ ఇసుక రవాణా పెద్ద ఎత్తున జరుగుతున్న విషయం తెలిసిందే. గురువారం అర్ధరాత్రి సమయంలో ఇసుక ట్రాక్టర్లు వెళుతుండగా, అజాగ్రత్తగా నడిపిన ట్రాక్టర్ నిద్రిస్తుండగా గిరిజనులపైకి వెళ్లింది. దీంతో కుంజంషన్ను అక్కడికక్కడే మృతి చెందాడు. శ్యామలచెన్ను తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.స్థానికుల ఆగ్రహం, ప్రభుత్వంపై మండిపాటు,ఈ దారుణ ఘటనపై స్థానిక గిరిజనులు, గ్రామస్తులు తీవ్రంగా స్పందించారు. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని గతంలో అనేక మార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా, చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇసుక మాఫియాపై చర్యలు అవసరం,చర్ల మండలంలోని గోదావరి పరిసర ప్రాంతాల్లో ఇసుక మాఫియా ఘాటుగా దూసుకుపోతోంది. అధిక లాభాల కోసం స్థానిక గిరిజనులను పట్టించుకోకుండా ట్రాక్టర్లతో అనుమతిలేకుండా ఇసుక రవాణా జరుగుతోంది. ఈ అక్రమ రవాణా వల్ల రహదారులపై ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలిఈ ఘటనలో మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని, గాయపడిన వ్యక్తికి మెరుగైన చికిత్స అందించాలని గిరిజన సంఘాలు, హక్కుల సంస్థలు డిమాండ్ చేస్తున్నాయి. అక్రమ ఇసుక రవాణాపై ప్రభుత్వం గట్టిగా స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు మరలిపోకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

■ ప్రధానోపాధ్యాయురాలు హరిత





**అశ్వారావుపేట రూరల్ ఫిబ్రవరి 28 నవభూమి:**–విద్యార్థి దశనుండే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, అపుడే కొత్త విష్కరణలు చేయగలమని స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత అన్నారు. పాఠశాలలలో సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తాము తయరు చేసిన ప్రయోగాత్మక ఆవిష్కరణలను ప్రదర్శించారు. అనంతరం బహుమతి ప్రధానోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు హరిత మాట్లాడుతూ భారతదేశంలో శాస్త్రీయ దృక్పథం ఉన్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు ,శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి పరిచేందుకు రామన్ ప్రభావం కనుగొన్న రోజుని సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని అన్నారు. సైన్స్ ఉపాధ్యాయులు లక్ష్మయ్య, మధు, చలపతిరావు, మధుబాబుల, సువార్తమ్మ, పర్వీన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవచ్చు

## ఎస్సై కిన్నెర రాజశేఖర్




**ములకలపల్లి ఫిబ్రవరి 28 నవభూమి:** ములకలపల్లి మండల స్థానిక ఎస్సై కిన్నెర రాజశేఖర్ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మార్చి 1వ తేది నుండి 9వ తేది వరకు లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. అనేక రకాల కొత్త, పాత కేసులను పరిష్కరించుకొనేందుకు ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాల ప్రజలు వివిధ ఘర్షణల్లో కేసులు నమోదు చేసుకున్నవి, ఇంతవరకు పరిష్కారం కాని ఇతర కేసులను సైతం రాజీ చేసుకునేందుకు ఇదో మంచి అవకాశమన్నారు. ఎవరూ ప్రతీకారాలకు పోకుండా సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. స్నేహభావంతో మెలగడానికి ఈ అదాలత్ ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. దీనికోసం ఫిర్యాదు దారుడు, నేరస్తుడు ఇద్దరూ తమ యొక్క ఆధార్ కార్డులని తీసుకుని పోలీసు స్టేషన్‌కి రావాల్సిందిగా కోరారు.

# మీనవోలులో నూతన విద్యుత్ డిటిఆర్‌లు ఏర్పాటు



**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 28:** మండల పరిధిలోని మీనవోలు గ్రామంలో లోవోల్టేజీ లేకుండా ఉండేందుకు శుక్రవారం నూతనంగా రెండు డిటిఆర్ లు ఏర్పాటు చేసినట్లు ఏఈ అనూష తెలిపారు.రానున్న వేసవి కాలమును దృష్టిలో పెట్టుకొని గ్రామంలో లోవోల్టేజ్ సమస్య తలెత్తకుండా ఎస్సీ కాలనీలో25 కెవిఎ డిటిఆర్,మీనవోలు సెంటర్లో ఒక 25 కెవిఎ డిటిఆర్ ఏర్పాటుచేసినట్లు ఏఈ తెలిపారు.దీంతో గ్రామంలో లోఓల్టేజ్ సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా టైలర్స్ డే

## టైలర్‌లను ప్రభుత్వం ఆదుకోవాలి

## ఆబిద్ హుసేన్



**కొత్తగూడెం ఫిబ్రవరి 28 నవభూమి ప్రతినిధి:** టైలర్స్ డే సందర్భంగా శుక్రవారం కొత్తగూడెం చిన్న బజార్లో టైలర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఆబిద్ హుసేన్ పతాకవిష్కరణ చేశారు. టైలర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆబిద్ హుసేన్ మాట్లాడుతూ టైలర్ లను ప్రభుత్వం ఆదుకోవాలని పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని పని లేని వారికి ఉపాధి కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.ఏ రహీం, రాంబాబు, సర్వేశ్, సతీష్, షఫీ, అజీజ్, సదానందం, గమలాపురం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ఐజేయు లక్ష్యం

- టీయూడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వ నమోదులో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామ్ నారాయణ
- ఒకే రోజు 100 మందికి పైగా జర్నలిస్టులకు సభ్యత్వ నమోదు




**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 28:** జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే టీయూడబ్ల్యూజే (ఐజేయు) లక్ష్యమని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామ్ నారాయణ పేర్కొన్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్ట్ యూనియన్ ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, యూనియన్ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు సామినేని మురారి ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులు మైస పాపారావు, ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర కమిటీ అధ్యక్షుడు మైస పాపారావు అధ్యక్షతన జరిగిన సభలో రామ్ నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆరు దశాబ్దాలకు పైబడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ ఐజేయు అనుబంధంగా కృషి చేస్తుందని పేర్కొన్నారు. జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులతో పాటు ఇండ్ల స్థలాలు సాధించిన ఘనత యూనియన్ కు ఉందని ప్రస్తావించారు. రెండు దశాబ్దాలుగా ఖమ్మం నగరంలో, జిల్లాలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య పరిష్కారం కావడం లేదని, సమస్య పరిష్కారం కోసం యూనియన్ చిత్తశుద్ధితో పనిచేస్తుందని పేర్కొన్నారు. జర్నలిస్టులు విలువలతో కూడిన జర్నలిజాన్ని సమాజానికి అందించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. యూనియన్ కు జర్నలిస్టుల సంఖ్య ముఖ్యం కాదని, నాణ్యమైన , విలువలు కలిగిన జర్నలిస్టులు యూనియన్ కు అవసరం అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో, రాష్ట్రంలో పెద్ద ఎత్తున యూనియన్ కు సభ్యత్వం ఉందని పేర్కొన్నారు. పోరాటాలు, ఉద్యమాల ద్వారానే సమస్యల పరిష్కారం జరుగుతుందని, ఆ రీతిలో జిల్లా, నగర కమిటీలు దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన ఖమ్మం నగర కమిటీ బాధ్యులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో జిల్లాలో సభ్యత్వ నమోదు విజయవంతంగా పూర్తిచేయాలని రామ్ నారాయణ స్పష్టం చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, సామినేని మురారి, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు గోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మొయినిద్దీన్, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ, ఎన్టీవీ బ్యూరో భూపాల్, విజయ క్రాంతి బ్యూరో శ్రీనివాస్, నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మైస పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్, జిల్లా వీడియో జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఆలస్యం అప్పారావు, జిల్లా ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు కమటం శ్రీనివాస్ తదితరులు యూనియన్ ప్రాధాన్యతను వివరిస్తూ ప్రసంగించారు. ఒకేరోజు వందమందికి పైగా జర్నలిస్టులకు సభ్యత్వ నమోదు : టి యు డబ్ల్యూ జే (ఐజేయూ) సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం ఉత్సాహపూరిత వాతావరణంలో కొనసాగింది. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, బ్యూరోలు , స్టాఫ్ రిపోర్టర్లు, ఫోటో వీడియో జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు, డెస్క్ ఇన్చార్జులు, ఇతర మీడియా విభాగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని యూనియన్ సభ్యత్వాన్ని అందుకున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే . రామ్ నారాయణ చేతుల మీదుగా అందరికీ సభ్యత్వాలు అందజేశారు. వేడుకగా జరిగిన ఈ కార్యక్రమంలో ఒకే రోజు వంద మందికి పైగా జర్నలిస్టులు సభ్యత్వాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం, సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ నాయకులు తాళ్లూరి మురళీకృష్ణ, సత్యనారాయణ, మేడి రమేష్, జనార్ధనా చారి, ఏలూరు వేణుగోపాలరావు, శీలం శ్రీనివాస్, కళ్యాణ్ చక్రవర్తి, రాయల బసవేశ్వర రావు, పోటు శ్రీనివాస్, ఆంధ్రప్రభ ఎడిషన్ ఇంచార్జ్ పసునూరి శ్రీనివాసరావు, డెస్క్ జర్నలిస్టులు కొమ్మినేని ప్రసాదరావు, జీ .నారాయణరావు, సందీప్ కుమార్, అచ్చిరెడ్డి, రాయల నవీన్, పాపినేని చంద్రశేఖర్, రాంబాబు, జి.నాగేశ్వరరావు, బుర్రి శ్రీనివాసరావు తదితర జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఉషోదయ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం








**ఏనుకూరు, నవభూమి, ఫిబ్రవరి 28 :** ఉషోదయ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్నివిద్యార్థులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత సివి రామన్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సర్ సివి రామన్ వైజ్ఞానిక రంగంలో అత్యున్నతమైన సేవలు చేసి రామన్ ఎఫెక్ట్ను కనుగొన్న దినోత్సవం పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు రకాల సైన్స్ ప్రయోగాలు చేసి పాఠశాలలో ప్రదర్శించారు. వాతావరణ కాలుష్యం వలన కలిగే నష్టాలు, నీళ్లలో నడిచే కారు, నీటి సాంద్రత, జంక్ ఫుడ్ తినడం వల్ల కలిగే నష్టాలు, మురికి నీటి నుండి ప్యూరిఫైడ్ వాటర్ తయారు చేసే విధానం, మానవుని మూత్రపిండాలు పనిచేసే విధానం తదితర అంశాలపై ప్రయోగాలు చేసి ఉపాధ్యాయులను అబ్బురపరిచారు. అనంతరం సివి రామన్ ఎఫెక్ట్, ఆయన జీవిత చరిత్రను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకొని వారు ఎంచుకున్న రంగాలలో లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు,ఏవో నరసింహారావు, ఉపాధ్యాయులు శ్యామ్,రాము, శారద,ఐశ్వర్య,తేజ, మణి విద్యార్థులు పాల్గొన్నారు.

## జూలూరుపాడులో ఘనంగా టైలర్స్ డే వేడుకలు



**జూలూరుపాడు,ఫిబ్రవరి 28 (నవభూమి ప్రతినిధి):**–ఫిబ్రవరి 28 తారికును అంతర్జాతీయ టైలర్స్ డే ను పురస్కరించుకొని శుక్రవారం స్థానిక టైలర్స్ ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను మండల సీనియర్ టైలర్స్ షేక్ జానిమియా,బాపట్ల పూర్ణ చందర్ రావు కత్తిరించారు.అనంతరం స్వీట్ లు పంచుకుని ఒకరికొకరు టైలర్స్ డే శుభాకాంక్షలు తెలుపుకున్నారు.మొట్ట మొదటి సారిగా కుట్టుమిషన్ కనుగొన్న ఎలియాస్ హెూవే, అధునాతన కుట్టుమిషన్ కనుగొన్న ఐజాక్ మిరిట్ సింగర్ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో టైలర్స్ యనమనగండ్ల కోటేశ్వరరావు, ఎదులాపురం నాగుల్ మీరా,కాకటి గోపి,కనపర్తి రామయ్య,కల్లోజి లింగయ్య,దంసలపురి నరసింహారావు,తోట కోటేశ్వరరావు, వేమూరి నాగేశ్వరావు, పుల్లయ్య,మల్యాల సత్యనారాయణ పాల్గొన్నారు

## మన చుట్టూ 7 అద్భుతాలు



**బూర్గంపాడు-నవభూమి ప్రతినిధి:** మన చుట్టూ అద్భుతాలతో పయనిస్తూ ఎక్కడో ప్రాణం లేని వాటిని చూసి ఇది చాలా అద్భుతం అని ఆశ్చర్యపోతుంటాం

**తల్లి:** మనల్ని ఈ లోకంలోనికి పరిచయం చేసిన వ్యక్తి తల్లి మనకు జననం ఇవ్వటానికి మరణము దాకా వెళ్లి వచ్చిన వ్యక్తి తల్లీ.తన కడుపును మాడ్చుకొని మన కడుపు నింపే వ్యక్తి తల్లి మొదటి అద్భుతం

**తండ్రి:** మన కళ్ళల్లో ఆనందాన్ని చూడాలని తన కన్నీళ్లను దాచేస్తాడు మన పెదవులపై చిరునవ్వును చూడాలని తన కష్టాలను దాచేస్తాడు దుఃఖాన్ని తాను అనుభవిస్తూ సంతోషాన్ని మాత్రమే మనకి ఇచ్చే తండ్రి రెండవ అద్భుతం.

**తోడబుట్టిన వాళ్లు:** మన తప్పులను వెనకేసుకుని రావడానికి మనకోసం పోట్లాడానికి మనకు నేనున్నాను అనే ధైర్యము ఇవ్వడానికి వచ్చే బంధమే తోడబుట్టిన వాళ్ళు మూడవ అద్భుతం.

**స్నేహితులు:** మన భావాలను పంచుకోవడానికి మంచి చెడు అర్థమయ్యేలా చెప్పటానికి ఏదీ ఆశించకుండా మనకు దొరికిన స్నేహితులు నాలుగవ అద్భుతం.

**భార్య / భర్త:** ఈ లోక బంధం కోసం అన్ని బంధాలను ఎదిరించేలా చేస్తుంది . కలకాలం తోడు ఉంటూ ఎన్ని రోజులు తోడు ఉన్న అన్ని బంధాలు కంటే ఈ బంధం ఇంకా గొప్పదని నిరూపిస్తుంది భార్య /భర్త అర్థం చేసుకునే వారు దొరికితే ఐదవ అద్భుతం మన సొంతం.

**పిల్లలు:** మనలో స్వార్థం మొదలవుతుంది మన పిల్లలు బాగుండాలని పదేపదే మన మనసులో ఆరాటపడుతుంది వారు ఆలోచనలే ఎప్పుడూ చుట్టూ ఉంటాయి వారికోసం మాత్రమే గుండె కొట్టుకుంటూ ఉంటుంది వారి కోసం ఏదో ఒక త్యాగం చేయని తల్లిదండ్రులు ఉండరు పిల్లలు ఆరవ అద్భుతం. అన్ని అయిపోయాయి కదా ఏడు అద్భుతం ఏమిటి అని అనుకుంటున్నారా

**మనవాళ్లు... మనవరాళ్లు:** వీరి కోసం ఇంకా కొన్ని రోజులు బ్రతకాలని ఆశ ఉంటుంది వీరితో కలిసి ఆడుకోవాలని వయసును మరిచి అద్భుతంగా మళ్ళీ పసిపిల్లలు అవుతారు వీరు మన జీవితానికి దొరికిన ఏడో అద్భుతం.

ఇన్ని అద్భుతాల మధ్య తిరుగుతూ వీటి విలువలు మరిచి బ్రతుకుతున్న మనము మహాద్భుతం కాసంత ప్రేమ చాలు ఇంకెన్నో అద్భుతాలు మన సొంతం అవుతాయి చిన్న పలకరింపు చాలు మనల్ని ఆ అద్భుతంగా చూడటానికి. అందుకే అందర్నీ చిరునవ్వుతో స్వాగతించు మరో అద్భుతాన్ని సృష్టించేద్దాం.

**సేకరణ: సెనగ మల్లేష్**
**నవభూమి బూర్గంపాడు రిపోర్టర్**

# శ్యామ్ ఫిట్నెస్ జిమ్ ప్రారంభం

■ **ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్**



**భద్రాచలం పిబ్రవరి 28 నవభూమి ప్రతినిధి:** యువత శారీరకంగా దృఢంగా ఉండేందుకు ఖచ్చితంగా ప్రతిరోజు వ్యాయామం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ కోరారు. శుక్రవారం పట్టణంలోని సీతారామ ఆఫీసర్స్ క్లబ్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్యామ్ ఫిట్నెస్ జిమ్ సెంటర్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న జీవనశైలిలో శారీరక ఫిట్నెస్ ఎంతో అవసరమని స్పష్టం చేశారు. వ్యాయామం ద్వారా ఆరోగ్యంతో పాటు శారీరక దృఢత్వం మానసిక దృఢత్వం పెరుగుతుందని ఆహారపు అలవాట్లు కూడా మారతాయని ఆయన అభిప్రాయపడ్డారు. మనం తినే ఆహారం జంక్ ఫుడ్ తో పాటు శారీరక శ్రమ లేని ఫలితంగా ఎక్కువ మందిలో ఉపకాయ బీపీ షుగర్ వస్తున్నాయని వాటి నియంత్రించాలంటే కచ్చితంగా శారీరక వ్యాయామం అవసరమని స్పష్టం చేశారు. ఖచ్చితంగా ప్రతి ఒక్కరు ఉదయం సాయంత్రం వ్యాయామానికి కనీసం ఒక గంట సమయనైన కేటాయించాలని కోరారు. ఇదే సందర్భంలో జిమ్ చేసే సందర్భంలో ఖచ్చితంగా ట్రైనర్ యొక్క సలహాలు సూచనలు పాటించాలని కోరారు. ఈ ప్రాంత వాసులకి అందుబాటులో అధునాతనమైన ఫిట్నెస్ సెంటర్ ని ప్రారంభించినందుకు నిర్వాకుడైన శ్యామ్ ని ఎస్పి రోహిత్ రాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రమేష్ బాబు, ఎస్ఐ మధు ప్రసాద్ తో స్థానిక యువత పాల్గొన్నారు

# నైపుణ్యాన్ని వెలికితీయడానికి క్రీడాపోటీలు దోహదం

■ **జాతీయ స్థాయికి ఎదిగి జిల్లా ఖ్యాతిని చాటాలి**
■ **వసతులు కల్పించి క్రీడాకారులను ప్రభుత్వం పోత్సహించాలి**
■ **సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**





**కొత్తగూడెం జనవరి 28 నవ భూమి ప్రతినిధి:** క్రీడలతో సమైక్య భావన, యూవకుల మధ్య సంబంధాలు మెరుగుపడతాయని సీపీఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని ప్రగతి మైదానంలో ఆర్గనైజర్ హరీష్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను శుక్రవారం సాబీర్ పాషా ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ మారుమూల ప్రాంతాల క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఇలాంటి పోటిలు దోహద పడతాయని తెలిపారు. యువకులు అసాంఘిక శక్తులవైపు ఆకర్షతం కాకుండా చదువులు, క్రీడా, సాంస్కృతిక రంగాలవైపు దృష్టిసారించి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. ఓడిన క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి గెలుపుకోసం మరింత కృషి చేయాలని కోరారు. క్రీడలు, సాంస్కృతిక రంగాలను ప్రభుత్వం ప్రోత్సహించాలని, అన్ని ప్రాంతాల్లో క్రీడామైదానాలు, ఆట వస్తువులను సమకూర్చాలని కోరారు. కార్యక్రమంలో కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ గారు, నాయకులు నేరెళ్ల రమేష్, చల్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్య శిక్షణతో ఉపాధి అవకాశాలు

■ **కలెక్టర్ జితేష్ వి. పాటిల్**






**పాల్వంచ ఫిబ్రవరి 28 నవభూమి ప్రతినిధి:** వృత్తి నైపుణ్య శిక్షణ తో ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం పాల్వంచలోని నవ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్లో శిక్షణ పూర్తి చేసుకున్న ఐటిఐ విద్యార్థుల కు ధ్రువీకరణ పత్రాలు అందజేయు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పార్టీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శిక్షణ కేంద్రంలోని అన్ని తరగతి గదులను పరిశీలించి శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ ఎలా ఉంది, ఏ కోర్స్ శిక్షణ తీసుకుంటున్నారు అన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. శిక్షణ కేంద్రంలో ఎంత మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వృత్తి విద్యలో శిక్షణ పొందిన విద్యార్థులు పరిశ్రమల స్థాపన ద్వారా పారిశ్రామిక వేత్తలుగా ఎదగొచ్చని ఆయన అన్నారు. పదవ తరగతి తర్వాత ఐదు సంవత్సరాల పాటు విద్యను కొనసాగించేందుకు అవసరమైన ఆర్థిక వనరులు అందరికీ అందుబాటులో ఉండకపోవచ్చు అని, అలాంటి వారికి తక్షణ ఉపాధి కల్పించే వృత్తి విద్యా కోర్సులు ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, ఉద్యోగ అవకాశాలను పొందవచ్చు. ఇది వారి ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతుందన్నారు. ప్రపంచంలో పెరుగుతున్న సరాలకు అనుగుణంగా సాంకేతిక సిబ్బంది డిమాండ్ బాగా ఉందని, విద్యార్థులు వృత్తి విద్య కోర్సులు మరియు శిక్షణ పూర్తి చేయడం ద్వారా మంచి ఉపాధి అవకాశాలు పొందవచ్చు అని కలెక్టర్ తెలిపారు. అనంతరం శిక్షణ పూర్తి అయిన విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా ధ్రువపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, నవ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్, శిక్షణ కేంద్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లోక రక్షకుని శ్రమలతో మానవాళిని పునీతం

### ఎన్ని ఆస్తులు, అంతస్తులు, డబ్బున్నా దేవుడు లేని జీవితం వృధా

### అంతర్జాతీయ సువార్తకులు ఫాదర్ బెన్నీ



**ఖమ్మం, నవభూమి, ఫిబ్రవరి 28:** లోక రక్షకుడైన ఏసుప్రభు అనుభవించిన శ్రమలు ద్వారా సర్వ మానవాళి పునీతమైందని అంతర్జాతీయ సువార్తకులు ఏలూరు డివైన్ వర్డ్ రిట్రీట్ సెంటర్ ఎస్ వి డి ఫాదర్ బెన్నీ తెలిపారు. కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మాత్యూ వరప్రసాద్ రాజు అధ్యక్షతన కరుణగిరి ప్రాంగణంలో శుక్రవారం రెండవ రోజున జరిగిన కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవాల్లో అంతర్జాతీయ సువార్తకులు ఫాదర్ బెన్నీ ఆధ్యాత్మిక ప్రసంగాన్ని అందించారు. ఈ సందర్భంగా ఫాదర్ బెన్నీ మాట్లాడుతూ తనను 22 సంవత్సరాల క్రితం దేవుడు నన్ను అనుగ్రహించాడని, దేవుని సేవింపదలచిన వారు సిద్ధముగా ఉన్నట్టయితే తప్పక విజయాన్ని అందుకుంటారని తెలిపారు. శ్రమలు, ఆపదలు వచ్చినను, వానినుండి దేవుడు విడిపిస్తాడని, దేవుని దృష్టిలో ఎలా ఉండాలో పేతురు, పౌలు సాక్షము మనకు తెలియజేస్తుందని తెలిపారు. దేవునిపై విశ్వాసము లేకపోతే మానవశ్రమలు, ప్రయాసలు అన్ని వ్యర్థమౌతాయని, ఎన్ని ఆస్తులు, అంతస్తులు, డబ్బు, హోదా ఉన్నా దేవుడు లేని జీవితం వృధా అవుతుందన్నారు. నేటి సంఘాలలో విశ్వాసము, ప్రార్ధన లోపించుట వల్ల దేవునికి దూరమవుతున్నారని, కష్టాలు, సమస్యల నుంచి వచ్చిన వ్యక్తికి జీవితం విలువ తెలుస్తుందని, దేవుని ఆత్మీయ ఆలోచనలు మనిషిని ఎంతో దూరం నడిపిస్తాయని వివరించారు. తోటి వ్యక్తుల పట్ల ప్రతి ఒక్కరూ కరుణ, శాంతితో మెలిగి ఆధ్యాత్మిక ప్రపంచాన్ని తీర్చిదిద్దాలని కోరారు. ఆర్.సి.యం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మ్యాత్యూ వర ప్రసాదరాజు, పలు ప్రాంతాల మత గురువులు, మతకన్యలు విశ్వాసులు , వివిధ కమిటీల ఆర్గనైజర్లు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ఖమ్మం నార్త్ ప్యారిస్ చర్చ్ గాయని, గాయకులు ఆలపించిన ఆధ్యాత్మిక గేయాలు అందరినీ అలరించాయి







# ఇంటర్ పరీక్షల పకడ్బందీగా నిర్వహించాలి

- రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి
- మార్చి 31 వరకు ఎల్ఆర్ఎస్ చేసుకుంటే రుసుములో 25 శాతం రాయితీ
- సబ్ రిజిస్టర్‌లు ఎల్ఆర్ఎస్ కింద నూతన దరఖాస్తులు స్వీకరించాలి






జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం ఫిబ్రవరి 28 నవభూమి ప్రతినిధి:** ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్‌పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐ డి ఓ సి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఇంటర్ పరీక్షల పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ మార్చి 5 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయని అన్నారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, శిక్షణ పూర్తయిందని, ప్రశ్న పత్రాలు జిల్లాకు చేరుకున్నాయని, రేపటి నుంచి ప్రశ్నాపత్రాలు స్ట్రాంగ్ రూమ్ లో నుంచి పోలీస్ స్టేషన్లకు చేరుతాయని అన్నారు. ప్రశ్నాపత్రాలు తరలింపు పోలీసు బందోబస్తు మధ్య ఉంటుందని అన్నారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశాలు జిల్లాలో జరిగాయని, అవసరమైన మేర ఫ్లయింగ్ స్క్వార్డులను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. పరీక్షలు నిర్వహించి సంబంధిత జవాబు పత్రాలు పోస్టల్ ద్వారా పంపే వరకు వరకు జిల్లాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ఉండాలని, సండే పంపు లోపల జిరాక్స్ షాపులను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి విద్యార్థులను పూర్తిగా చెక్ చేసి లోపలికి అనుమతించాలని ఎటువంటి కాపీయింగ్ కు పరీక్ష కేంద్రాల్లో అవకాశం ఉండవద్దని సీఎస్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది, విద్యార్థులు ఎవరు సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ తీసుకుని రావడానికి వీలు లేదని సిఎస్ స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన త్రాగు నీరు, విద్యుత్ సరఫరా ఉండాలని, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆర్టిసి బస్సులు నడపాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ పై సమీక్షిస్తూ సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్ – 2020 క్రింద 25 లక్షల దరఖాస్తులు వచ్చాయని, గత సెప్టెంబర్ 2024 లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ మాత్రమే జరిగిందని అన్నారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ ఫ్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి క్రమబద్ధికరణ చేసుకోవచ్చని తెలిపారు. లక్షా 90 వేల వరకు ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఆమోదించే వాటికి మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుము లో 25 మినహాయింపు ఉంటుందని సమాచారం అందించామని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10 ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లను క్రమబద్ధికరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణయిత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరణ చేస్తామని అన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ పరీక్ష ల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 9255 మంది విద్యార్థులు మరియు రెండవ సంవత్సరంలో 10003 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో మొత్తం 36 పరీక్ష కేంద్రాల లో పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని, ఈ సంవత్సరం కొత్తగా ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల కొత్తగూడెంలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు గాను చీఫ్ సూపర్డెంట్ అధికారులు 36 మంది అడిషనల్ చీఫ్ సూపర్డెంట్లు 13 మంది, డిపార్ట్మెంట్ అధికారులు 36 మంది, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు మూడు, కస్టోడియన్ అధికారులు 5 గురు, ఇన్విజిలేటర్లు 550 మంది మరియు 2 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. విధులు నిర్వహించే చీఫ్ సూపర్డెంట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, కస్టోడియన్ అధికారులు, డిపార్ట్మెంట్ అధికారులకు ఈరోజు శిక్షణ తరగతులు నిర్వహించినట్లు ఆయన వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు వైద్య సహాయం అందించడానికి గాను 72 మంది ఏఎన్ఎం లను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవోలు మధు, దామోదర్ రావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఎన్పీడీసీఎల్ ఎస్సీ మహేందర్, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# మానవునికి ఆధునికతవైపు అడుగులు వేయించింది దర్జీలే

- వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలి
- టైలర్ వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా
- టైలర్స్ డే ఉత్సవాల్లో పాల్గొన్న నేత



**కొత్తగూడెం ఫిబ్రవరి 28 నవభూమి ప్రతినిధి:** ఆది మానవున్నీ తన నైపుణ్యంతో ఆదునికేతవైపు అడుగులువేయించింది దర్జీలేనని, వారికి తగిన గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్



పాషా అన్నారు. టైలర్స్ డే సందర్భంగా శుక్రవారం రామవరం సెంటర్లో ఏర్పాటు చేసిన ఉత్సవంలో పాల్గొని టైలర్లకు శుభాకాంక్షలు తలిపారు, కేకును కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తులపై ఆధారపడి జీవిస్తున్నపేద వర్గాలు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని అన్నారు. వస్త్ర వ్యాపారంలో కార్పొరేట్ సంస్థలు అడుగుపెట్టడంతో టైలర్లకు ఉపాధి కరువవుతుందని అన్నారు. రెడీ మేడ్ దుస్తుల ప్రవేశంతో టైలర్ వృత్తి కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా టైలర్లు ఆధునికతవైపు అడుగులు వేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టైలర్ వృత్తిదారులకు వడ్డీలేని బ్యాంకు రుణాలు, ఆధునిక పరికరాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, టైలర్లు నర్సింహరావు, పురుషోత్తం, బ్లూ మూన్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో వ్యక్తి దారుణ హత్య







**మణుగూరు ఫిబ్రవరి 28 నవభూమి ప్రతినిధి:** వ్యక్తి అనుమానాస్పద స్థితిలో దారుణ హత్యకు గురై మృతి చెందిన సంఘటన శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రాంతంలో చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించిన స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దుర్గ కంపెనీలో మెకానిక్ హెల్పర్ గా పనిచేసే ముని ప్రసాద్ విష్ శర్మ అనే వ్యక్తిని గుర్తు తెలియని దుండగులు బండరాయితో మోదీ హత్య చేశారు. మృతుడు మధ్యప్రదేశ్, సిద్ధి జిల్లా, గోహరి గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. మణుగూరు సీఐ సతీష్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ముని ప్రసాద్ హత్య నేపథ్యంలో మణుగూరు దుర్గ కంపెనీలో డాగ్ స్క్వాడ్ బృందాలను రంగంలోకి దించారు. హత్య నేపద్యంలో సాగిన మర్డర్ మిస్టరీని చేధించి త్వరలోనే పూర్తి వివరాలను తెలియజేస్తామని పోలీసులు తెలిపారు.

# పలు పాఠశాలలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో గ్యామ

**పరిగి, ఫిబ్రవరి 28 ( నవభూమి )** శుక్రవారం దోమ మండలంలోని పలు పాఠశాలలను దోమ మండల అభివృద్ధి అధికారి గ్యామ సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ఏజెన్సీ వారితో మెనూ ప్రకారం తప్పకుండా నాణ్యమైన భోజనాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు.భోజనం వల్ల పిల్లలకు అస్వస్థత కు గురైనట్లయితే మీపై చర్యలు తీసుకోబడునని వారిని ఆదేశించడం జరిగింది.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులను అక్కడ ఉన్న వసతులను అడిగి తెలుసుకున్నారు,గ్రామపంచాయతీలో రికార్డులను చూసి అలాగే ఎన్ఆర్ఈజీఎస్ సిసి రోడ్లను పరిశీలించి నాణ్యమైన రోడ్లను వేయాలని అన్నారు.అలాగే రోడ్ల పక్కన ఉన్న మొక్కలకు నీటిని అందించి వేసవికాలంలో మొక్కలకు సరిపడా నీరు అందించాలని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు





# కాంగ్రెస్ బిజెపి నుండి 15 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక

- కండువా కప్పి స్వాగతించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా
- కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేకతతోనే బిఆర్ఎస్ వైపు ప్రజల చూపు







**అశ్వారావుపేట ఫిబ్రవరి 28 నవభూమి:** మండల పరిధిలోని గాండ్లగూడెంలో కాంగ్రెస్ బిజెపి పార్టీల నుండి 15 కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే మచ్చా నాగేశ్వరరావు సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. గాండ్ల గూడెంలో నవీన్ నివాసం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మచ్చ నాగేశ్వరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కొత్తగా పార్టీలో చేరిన 15 కుటుంబాల వారికి టిఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కునుసోతు రాంబాబు, శ్రీరామ్, కునుసోతు రమేష్, పవన్, భుక్యా ప్రసాద్, మాలోతు చంటి, కృష్ణ వేణి, లావుడ్య రమేష్, పాండు, వాంకుడోత్ ఏసు, వెంకట రెడ్డి, మూడు భాస్కర్ రావు, కునుసోతు రంగారావు, మహేందర్, భూక్య మంగారావు, ప్రేమ్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోసం అమలు కాని హామీలు ఇచ్చి, ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని, సంవత్సర కాలం లోపే ప్రజా పాలన మూలన పడిందని, ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క గ్యారెంటీన్ కూడా అమలు చేయలేకపోయిందని తీవ్రంగా విమర్శించారు. 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పాలనలో కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలోనే రాష్ట్రాన్ని దివాలా తీయించారని, ఎక్కడ చూసినా ప్రజలు 6 గ్యారంటీలపై ప్రశ్నిస్తున్నారని, మరలా కెసిఆరే రావాలంటున్నారన్నారు. టిఆర్ఎస్ పార్టీ తమ కార్యకర్తలను అన్నివేళలా కాపాడుకుంటుందని, కొత్తగా పార్టీలో చేరిన వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారికి వెన్నుదన్నుగా ఉంటుందని హామీ ఇచ్చారు. మండలంలోని వివిధ గ్రామాలలో పర్యటించి కార్యకర్తలను కలుసుకున్నారు. పేరాయిగూడెంలో జుజ్జురపు శ్రీరామ్ మూర్తి గారు కంటి ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని మరియు కలపాల బాబురావు ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని, ఇటీవలే వినాయకపురంలో ధైద భార్గవి ఇల్లు షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా కాళిపోవడంతో ఈరోజు వారి వద్దకు వెళ్లి పరామర్శించి బిర్రం వెంకటేశ్వరరావు ఏర్పాటు చేసిన ఇంటి సామాగ్రిని మెచ్చా చేతులమీదుగా బాధితులకు అందజేశారు. పెదవాగు ప్రాజెక్టులో వేంపాటి సోములు ఇటీవలే మృతి చెందగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. కొత్తురు గ్రామంలో శెట్టిపల్లి శ్రీనివాస్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో వారిని పరామర్శించారు అలాగే కొర్రి సింగరాజు గారు ఇటీవలే ప్రమాదవశాత్తు మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఊట్లపల్లి గ్రామంలో ఇటీవలే విద్యుత్ వేర్లు తగిలి కేత లాస్య మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, మాజీ వైస్ ఎంపిపి ఫణీంద్ర, మోహన్ రెడ్డి, బిర్రం వెంకటేశ్వరరావు, చందా లక్ష్మి నరసయ్య, జక్కుల రాంబాబు, మిండ పెద్ద దుర్గారావు, అశ్వారావుపేట టౌన్ పార్టీ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, చిన్నబ్బాయి, నాని బాబు, మనోహర్, బజారయ్య, శ్రీను, రాంబాబు, గంధం ఆనంద్, తగరం హరి, ఉప్పల మురళీ, గాలి రాంబాబు, జక్కుల నాగేశ్వరరావు, పురేటి చిలకారావు, తుంపాటి రమేష్, రొయ్యల సత్యనారాయణ, లోకం అశ్విని కుమార్, బోగి వెంకటేశ్వరరావు, ఉప్పల నాగు, ఉదయ్ కుమార్, సత్యనారాయణ, దుర్గారావు, ఉప్పల ప్రసాద్, ప్రసన్న, ఊకె రామారావు, జెట్టి ప్రసాద్, వనపర్తి మహేశ్వరరావు, పుల్లయ్య, లక్ష్మణ్ రావు, మడకం రామకృష్ణ, అజయ్, నరేష్, కిరణ్, కోడూరి నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, ప్రభాకర్, రాంబాబు,లక్ష్మి నారాయణ తదితరులు ఉన్నారు.

# పాఠశాలలలో ఘనంగా సైన్స్ డే కార్యక్రమాలు





**ఎరుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 28:** ఎర్రుపాలెం మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలలో శుక్రవారం జాతీయ సైన్స్ డే సందర్భంగా సైన్స్ ఫెర్ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో విద్యార్థుల ఉద్దేశించి స్పెషల్ అధికారి సరిత మాట్లాడుతూ భౌతిక శాస్త్రవేత్త అయిన సర్ సివి రామన్ కాంతి పరిక్షేపణంపై చేసిన ప్రయోగానికి నోబుల్ బహుమతి పొందారని విద్యార్థులకు తెలిపారు.దీని ఆధారంగానే ప్రతి సంవత్సరం సైన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారనిఅన్నారు.విద్యార్థులు సైన్స్ అంటే భయపడ కుండా ఉత్సాహకతతో సైన్స్ గురించి తెలుసుకోవాలని,తపనతో సైన్సును నేర్చుకొనిదానిపై పట్టు సాధించాలన్నారు. 6 నుండి 9 తరగతి విద్యార్థులు నీటి సాంద్రత,గాలికికూడా బరువు ఉంటుందని అంశాలపై ఎగ్జిబిట్స్,షార్ట్ లు,ప్రయోగా లు ప్రదర్శించివిద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత,సులోచన,కవిత,రమాదేవి, జయంతి,రేణుక,సాయి శ్రీ తదితర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎర్రుపాలెం గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు సైన్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సైన్స్ డే సందర్భంగా వివిధ రకాలైన ప్రయోగాలను షార్ట్ ల ద్వారా వివరించారు. ఎస్వీ అకాడమీలో సైన్స్ దినోత్సవం. మండల కేంద్రం ఎర్రుపాలెంలోని ఎస్వీ అకాడమీలో ప్రిన్సిపాల్ టి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఎల్కేజీ విద్యా ర్థుల నుండి పదో తరగతి విద్యార్థులు, ఎగ్జిబిట్స్,ఎక్సమెంట్స్ ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఆర్యవైశ్య సంఘనాయకులు కొప్పు పరమేశ్వరరావు హాజరై విద్యార్థులు ప్రదర్శించిన ఎక్స్పెర్మెంట్స్ పరిశీలించి విద్యార్థులలో నైపుణ్యం అభివృద్ధి చెందాలని కోరారు.మంచిగా ఎగ్జిబిట్స్ ప్రదర్శించిన విద్యార్థిని ఎంపిక చేసి ఆర్యవైశ్య సంఘం ద్వారా బహుమతిని అందించారు.ఈ కార్యక్రమంలో ఎస్ వి అకాడమీ చైర్మన్ మిరియాల శ్యాంప్రసాద్, పుల్లారావు,బాబురావు,ఎర్రబోలు నాగేశ్వరరావు,అనూష,కొప్పు ప్రసాద్, విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భాస్కర స్కూలులో జాతీయ సైన్స్ డే సందర్భంగా విజ్ఞాన ప్రదర్శన







**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 28 :** జాతీయ సైన్స్ డే దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోని మీనవోలులోని శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ నందు విద్యార్థులు విజ్ఞాన ప్రదర్శన నిర్వహించా రు.ఈ కార్యక్రమంలో ముందుగా నోబెల్ బహుమతి గ్రహీత ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ సివి రామన్ ఫోటోకు స్కూల్ కరస్పాండెంట్ భట్ల పెనుమర్తి సూర్య నారాయణ పూలమాలను ఆవిష్కరించి సైన్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు.నిత్య జీవితంలో సైన్సు ఉపయోగించుకుని, శాస్త్రీయ విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత ఆవిష్కరణలకు విద్యార్థులు నాంది పలుకుతారని సూర్యనారాయణ పేర్కొన్నారు.విద్యార్థులు తమ ప్రతిభ పాటవాలతో,నైపుణ్యంతో అనేక ఆసక్తి కరమైన ఎగ్జిబిట్స్ ను ప్రదర్శించి విద్యార్థు లకు వాటిపైఅవగాహన కల్పించి అర్థ మయ్యే రీతిగా వివరించారు.సోలార్ సిస్టం,విండ్ పవర్,పర్యావరణ పరిరక్షణ, అంశాలు,ఆహారపుగొలుసు,జీవవైవిద్యం, రక్త పరీక్షల కిట్,నీటి సంరక్షణ విధానాలు, మిశ్రమ,సేంద్రీయవ్యవసాయం,కాలుష్య నివారణ పద్ధతులు,ట్రాఫిక్ రూల్స్ తది తర అంశాలపై వివిధ ప్రయోగాలను, మోడల్స్ ను ప్రదర్శించారు.ఎంతో విజ్ఞాన దాయకంగా ఆసక్తిగా కొనసాగిన ఈ కార్యక్రమం విద్యార్థులను ఎంతో సంతోష పరిచింది.విద్యార్థులు ప్రదర్శించిన నైపు ణ్యాన్ని ఉపాధ్యాయులు అభినందించా రు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బి సూర్యనారాయణ, డైరెక్టర్ బి వెంకటేశ్వర రావు,ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఉపాధ్యాయులు కాటయ్య, జానకిరామ్ రెడ్డి, గిరిబాబు, ఇబ్రహీం, వాసు, కృష్ణ, వలిశా, ప్రియాంక, పద్మశా, ఆశా జ్యోతి, పర్వీన, జ్యోతి, స్వప్న, కృష్ణకుమారి, దివ్య, సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# 2న వనపర్తి జిల్లా కేంద్రంలో రేవంత్ రెడ్డి సభపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీడీవో శ్రీనివాసరావు



**వీపనగండ్ల మార్చ్ 1 నవభూమి** :-వీపనగండ్ల మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ రావు అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు మహిళా సమాఖ్య అధికారులకు ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ,, ఈనెల మార్చి 2 తేదీన వనపర్తి జిల్లా కేంద్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు మహిళా సంఘాల మహిళలు ఆయా గ్రామాల నుండి అధిక సంఖ్యలో సభకు వెళ్లేందుకు మండల కేంద్రానికి ఆయా గ్రామాలకు ఆర్టీసీ బస్సులు కేటాయించారు. మహిళా సంఘాల మహిళలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు ప్రతి ఒక్కరు హాజరుకావాలని మహిళా సమాఖ్య ఏపీఎం బిచ్చన్న తెలిపారు.

# భారత దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త సి వి రామన్

- **ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్సు దినోత్సవ వేడుకలు**
- **ముఖ్య అతిథిగా విశ్రాంత పోలీస్ అధికారి చనుమోలు సుబ్బారావు**







**జూలూరుపాడు, ఫిబ్రవరి 28 (నవభూమి ప్రతినిధి)** ప్రఖ్యాత భౌతిక శాస్త్ర వేత్త సర్ నోబెల్ పురస్కార గ్రహీత సర్ సి వి రామన్ కాంతి లో చేసిన పరిశోధన ను రామన్ ఎఫెక్ట్ డే గా ఫిబ్రవరి 28 ని కొనియాడతారు.ఈ సంధర్భంగా దేశ వ్యాప్తంగా అనేక కార్య క్రమాలు నిర్వహిస్తారు. దీనిని పురస్కరించుకొని స్ధానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు తప్పెట లక్ష్మీ నరసయ్య ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల పూర్వ విద్యార్థి,విశ్రాంత పోలీస్ అధికారి చనుమోలు సుబ్బారావు హాజరయ్యారు. రామన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రయోగ శాల ను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ప్రయోగాలను ఆసక్తిగా తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త సర్ సి వి రామన్ భారతదేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి అని అన్నారు.భారత దేశం లో మేధో సంపత్తి కి కొదువ లేదని ప్రపంచానికి మార్గదర్శి గా నిలిచిన అనేక పరిశోధనలు జరిగాయన్నారు.ప్రభుత్వాలు మేధో వలసలు ఆపాలని కోరారు.విద్యార్థులు తమ మేధో శక్తిని దేశ అభివృద్ధికి ఉపయోగ పడేలా కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్,వ్యాస రచన, వకృత్వ,డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బి కృష్ణ నాయక్,జివిఆర్ ప్రసాద్,లలిత,రామనాథం,వెంకటేశ్వర్లు,సునీత, శకుంతల,పటేల్,నంద్రు గురుమూర్తి, ఉమామహేశ్వరి,ఉదయ్,ఉపేంద్రమ్మ పాల్గొన్నారు.

# జూలురుపాడులో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

- **మార్చి 10వ తేదీ నుంచి ప్రారంభం,రెడ్ టెన్నిస్ బాల్ తో పోటీలు**
- **కర పత్రాలు ఆవిష్కరించిన లేళ్ళ వెంకటరెడ్డి**




**జూలూరుపాడు,ఫిబ్రవరి 28 (నవభూమి ప్రతినిధి):**మండల కేంద్రంలో మార్చి పదవ తారీకు నుంచి భద్రాద్రి, ఖమ్మం ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. అందుకు సంబంధించిన ప్రచార కర పత్రాలను శుక్ర వారం భద్రాద్రి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ తో కలిసి ఆవిష్కరించారు.క్రికెట్ పోటీల ను వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ప్రారంభిస్తారని తెలిపారు. మొదటి బహుమతి 50 వేల రూపాయలు, రెండవ బహుమతి 30 వేల రూపాయలు, మూడవ బహుమతి 20 వేల రూపాయలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు.పోటీలను రెడ్ టెన్నిస్ బంతి తో నిర్వహించనున్నారు.మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్,ఆల్ రౌండర్,బెస్ట్ బ్యాట్స్ మెన్,బెస్ట్ బౌలర్ కు ట్రోఫీ లు అందజేయబడునని తెలిపారు. ఎంట్రీల కొరకు దినేష్- 9701448595 నంబర్ లో సంప్రదించగలరు. ప్రవేశ రుసుము 2 వేల రూపాయలు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల నరసింహారావు,కొదుమూరి కోటేశ్వరావు,భూక్యా అమృ,నవీన్ రాథోడ్,ఇల్లంగి సుందర్ రావు,పత్తి పాటి యోహాన్, బానోతు రాంజీ మేనేజ్మెంట్ సభ్యులు దినేష్,షఫీ,శరత్,హరీష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయంగా ఆలోచించండి:శాస్త్రవేత్తలై సమాజానికి సేవ చేయండి

- **రామవరం మోడ్రన్ ఇఖ్రా స్కూల్**
- **కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్**







**కొత్తగూడెం జనవరి 28 నవభూమి ప్రతినిధి:** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం మున్సిపాలిటీ 12వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరం లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ప్రముఖ శాస్త్రవేత్త సర్ సి.వి రామన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సైన్స్ మానవ సమాజానికి చేస్తున్న మేలు గురించి చక్కగా వివరించారు. సైన్స్ రంగంలో భారతీయ శాస్త్రవేత్తలు, సార్ సి వి రామన్, ఎ బి జె అబ్దుల్ కలాం, సుభాష్ చంద్రబోస్, మేరీ విలీయం, చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. వారి భాట లో నడిచి దేశాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన ప్రయోగాలు ఆలోచింపజేసాయి. విజ్ఞాన శాస్త్రం గొప్పతనాన్ని గురించి తెలుపుతూ చేసిన నృత్యం గానం విద్యార్థులను అలరించాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్, ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు నీలా, సరస్వతి, ప్రసన్న, విజయలక్ష్మీ, జేఫీషా, అనితా తదితరులు పాల్గొన్నారు.